

ఎన్‌ఆర్‌ఐ మీడియా కో-ఆర్డినేటర్‌గా విలియం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఎన్‌ఆర్‌ఐ విలియంబాబుకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ ఎన్‌ఆర్‌ఐ ఐఎన్‌సి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా ఎంపికయ్యారు. మదనపల్లె తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ విభాగం నాయకులు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాసి జాన్‌బాబు కుమారుడు విలియంబాబు ఉన్నత పదవి రావడం పట్ల టిడిపి నాయకులు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు. మెల్ బోర్న్‌లో చదువుకుంటున్న విలియం ఇటీవల మెల్బోర్న్ లో పర్యటించిన మంత్రి నారా లోకేష్ బాబును కలిసిన కొద్ది రోజుల్లోనే విద్యార్థి దశలోనే సేవకు ముందుకు రావడంపై స్వాగతించారు. యన్‌ఆర్‌ఐ తెలుగుదేశం పార్టీ మెల్బోర్న్ ఐఎన్‌సి నూతన కార్య నిర్వాహక కమిటీ (2025-2027)ని ప్రకటించారు. ఇందులో ప్రెసిడెంట్ వినీల పాలడుగు, ఉపాధ్యక్షుడు (కళ్యాణి) చిన్ని కుర్ర, సెక్రటరీగా రవితేజ కొడాలి, జాయింట్ సెక్రటరీ గా దుర్గాప్రసాద్ పాలకొల్లు, కోశాధికారిగా తన్మయి ఎడార, మీడియా అండ్ ఐటీ కో-ఆర్డినేటరుగా సలహా బోర్డు సభ్యుడుగా విలయం బాబు బోనాసి ఎంపికైనట్లు తెలిపారు.

రాజంపేటకు న్యాయం చేసేనా!

- కొత్త జిల్లా ఏర్పాటుపై రాజంపేట వాసుల నిరీక్షణ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి



రాష్ట్రంలోని కూటమి సర్కారు నూతన జిల్లాల ఏర్పాటుపై కసరత్తు చేస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్ ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తామని హామీనిచ్చింది. సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి సర్కారు అనంతరం రాష్ట్రంలోని 25 పార్లమెంట్ స్థానాల్ని జిల్లా కేంద్రాలుగా ఏర్పాటు చేయడానికి కసరత్తు చేసింది. రాజంపేట పార్లమెంట్ స్థానాన్ని మినహాయించి మిగిలిన 25 స్థానాలకు మరో గిరిజన జిల్లా ఏర్పాటును కలుపుకుని 26 జిల్లా కేంద్రాలను ఏర్పాటు చేసింది. జిల్లా కేంద్రాల ఏర్పాటులో రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించకపోవడంతోపాటు రాజంపేట అసెంబ్లీ పరిధిలోని ఒంటిమిట్ట, సిద్ధవటం, సుండుపల్లి, వీరబల్లి మండలాలను రెండు జిల్లాల పరిధిలోకి మార్చడం ద్వారా రాజంపేట ఉనికిని ప్రశ్నార్థం చేసింది. రాజంపేట వైసిపి మున్సిపల్ కార్పొరేటర్లు మొదలుకుని రాజంపేట వాసుల తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనుకావడం తెలిసిందే. అప్పటి సిఎం పర్సనల్ సెక్రటరీ హోదా కలిగిన ఐఎఎస్, ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు ప్రజాప్రతినిధులు కూడబలుక్కుని రాజంపేటకు అన్యాయం చేయడం చర్చనీయాంశంగా మారింది. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజంపేటను జిల్లా కేంద్రంగా మారుస్తామని ప్రకటించడం తెలిసిందే. రాష్ట్రంలోని కూటమి సర్కారు అశాస్త్రీయ ప్రతిపాదికన విభజించిన వివాదాస్పద జిల్లాల ఏర్పాటును సరిదిద్దడానికి ఉద్దేశించి మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఇటీవల మంత్రివర్గ ఉప సంఘం వివాదాస్పద జిల్లాల్లో పర్యటించింది. స్థానిక ప్రజల ఆశలను, ఆకాంక్షలను, జిల్లాల ఏర్పాటులోని అశాస్త్రీయతను పరిశీలించి ప్రభుత్వానికి నివేదించనుంది. మంగళవారం మంత్రి వర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ నెల 30న మంత్రివర్గ ఉప సంఘం జిల్లాల విభజన అంశంపై మరోసారి సమావేశం కానుందనే వార్తలపై రాజంపేట పార్లమెంట్ ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. రాజంపేట జిల్లా కేంద్రం కావడానికి రోడ్డు, రైల్వే, ఎయిర్, పోర్ట్ వంటి సదుపాయాలు కలిగి ఉంది. కడప నుంచి చెన్నయ్ వెళ్లడానికి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి సదుపాయం దగ్గర నుంచి కడప, తిరుపతి ఎయిర్‌పోర్టులకు సమాన దూరంలో ఉండడం, కడప నుంచి చెన్నయ్ రైల్వే నెట్‌వర్క్‌ను కలిగి ఉండడంతో పాటు120 కిలోమీటర్ల పరిధిలో కృష్ణపట్నం పోర్టు సదుపాయాల్ని కలిగి ఉండడం ప్రత్యేక ప్రాధాన్యతలను సంతరించుకుని ఉందని పలువురు మేధావులు, ప్రముఖులు పేర్కొంటుండడం గమనార్హం. రాజంపేట పార్లమెంట్ స్థానానికి గల రోడ్డు, రైల్వే, ఎయిర్, ఓడరేవులువంటి భౌగోళిక సానుకూలతల ఆధారంగా రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : మంత్రి



రింగ్ రోడ్డు పనులు పరిశీలిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-చిన్నమండెం

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంత్రి స్వగ్రామమైన బోరెడ్డిగారిపల్లెలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రిని పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.

ఆరు నెలల్లో రింగ్ రోడ్డు,ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు

రాయచోటి : రాబోయే ఆరు నెలలో రాయచోటి రింగ్‌రోడ్డు, నాలుగు లైన్లు అభివృద్ధి, ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రవాణా, క్రీడా యువజన శాఖ మంత్రి రాంప్ర సాద్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో జాతీయ రహదారి రింగురోడ్డు అభివృద్ధి పనులను అధి కారులు నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ ఏ విధమైన ప్రమాదాలు జరగకుండా ఇక్కడ మదనపల్లి రోడ్‌లో ఫ్లైఓవర్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. సుమారు రూ. 7.5కోట్లతో ఈ ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఇప్పుడు రాయచోటి, కడప గండి రోడ్డు, అక్కడ నుంచి గాలివీడు, మదన పల్లి, పీలేరు రోడ్డు వరకూ డబల్ లైన్ రోడ్డు కొత్తగా నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ పనులన్నీ ఆరు నెలల్లో పూర్తవుతాయని చెప్పారు. ఎవ్వరికీ ఏ విధమైన ఆటంకాలు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన 120 అడుగులు రోడ్డును మాత్ర మే తీసుకోవడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు, ఎపి ఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్‌రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవలి, అర్చన విద్యాసంస్థల అధినేత పి.మదన్ మోహన్‌రెడ్డి, సురేష్ రెడ్డి, కొండారెడ్డి, జంగం రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై కలెక్టర్‌తో చర్చ

స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కలిశారు. జిల్లా జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఆరా తీశారు. మొంథా తుపాన్ సహాయక చర్యలు పటిష్ఠంగా చేపట్టారని అభినందించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. అనంతరం కలెక్టర్ మంత్రికి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

మంత్రి సమక్షంలో టిడిపిలోకి చేరికలు

మంత్రి క్యాంప్ కార్యాలయంలె సంబేపల్లి మండలం గురిగింజకుంట గ్రామ వైసిపి సర్పంచ్ రఘునాథరెడ్డి, రంగారెడ్డి మధుసూదన్‌రెడ్డి, కోటిరెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. గడచిన16 నెలల కాలంలో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి రాబోయే రోజులలో మరింత అభివృద్ధి సంక్షేమం జరుగుతుందనే నమ్మకంతో టిడిపిలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారందరికీ మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మౌర్యరెడ్డి, శివ ప్రసాద్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

దప్పేపల్లె సర్పంచ్..

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని దప్పేపల్లి సర్పంచ్ కేశవయ్య , పాలెం గొల్లపల్లి మాజీ ఎంపిటిసి బీదగాని గంగయ్య, వారి అనుచరులు సుమారు 50 కుటుంబాలు మంత్రి సమక్షంలో వైసిపి నుంచి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, అభివృద్ధిని చూసే టిడిపిలో చేరినట్లు తెలిపారు. అందరికీ టిడిపి కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్, కోణంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



కూలిన బ్రహ్మంగారు నివాసం ఉన్న దక్షిణ వైపు గోడ

కూలిన వీరబ్రహ్మేంద్రస్వామి నివాస గృహం

ప్రజాశక్తి-బ్రహ్మంగారిమఠం

భారీ వర్షాలకు గజత్ శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నివాస గృహం మంగళవారం రాత్రి కుప్పకూలింది. కందిమల్లయ్యపల్లె గ్రామంలో నివాసమున్న ఇల్లు దక్షిణ వైపు గోడ కూలింది. స్వామివారు నివాసమున్న బోధ కొట్టం స్థానంలో 1979, 1982లో స్వామి వారి ముగ్గురు భక్తులు స్వామివారి నివాసమున్న బోధకోటం స్థానంలో గదులు, వరండాను రాతి కట్టకంతో నిర్మించారు. మఠం యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల వర్షాలకు కూలిపోవడం పట్లఅధికారులు, మఠం యాజమాన్యం నిర్లక్ష్యం పట్ల ప్రజలు మండిపడుతున్నారు. మఠానికి రూ.కోట్ల లాభాలు వస్తున్నప్పటికీ వాటి ఆదాయాన్ని తింటున్నారే తప్ప స్వామివారి నివాస గృహాన్ని కనీసం పట్టించుకున్న పరిస్థితులు లేవు. స్వామివారి నివాస గృహాన్ని పట్టించుకోకపోవడం వలన కూలిపోయింది. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బ్రహ్మంగారి స్వామి భక్తులు కోరుకుంటున్నారు. సంవత్సరంకుపైగా స్వామివారి నివాస గృహం లోపలికి ప్రజలకు అనుమతించకుండా అధికారులు శిథిలావస్థలో ఉందని చెబుతున్నారు తప్ప వాటిని పట్టించుకున్న పాపానపోలేదు. భక్తుల దగ్గర నుండి టోకెన్ రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారు తప్ప కనీసం మరమ్మతులు కూడా చేయించకపోవడం చాలా బాధాకరమైన విషయమని స్వామివారి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నగదు ప్రోత్సాహానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-రాయచోటి

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల నుంచి నగదు ప్రోత్సాహక పథకానికి దరఖాస్తు చేసుకోవాలని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి గౌరవం తెచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారిని ప్రోత్సహించి, సత్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహక పథకానికి సంబంధించి సవరించిన మార్గదర్శకాలను ప్రకటించినట్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన అర్హత గల క్రీడాకారులు తమ దరఖాస్తులను SAAP Kreeda App ద్వారా లేదా, sports.ap. gov.in/#/registration/player-registration లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో నవంబర్ 4న వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అన్నమయ్య జిల్లా క్రీడాకారులు ఈ నగదు ప్రోత్సాహక పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9573552108, 8247302497, 9553821065లలో సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

రాయచోటికి అన్యాయం చేయొద్దు : 'గడికోట'

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

జిల్లాల విభజన, నూతన జిల్లాల ఏర్పాటు పై పాలకులు కసరత్తు చేస్తున్నారన్న ప్రచారం నేపథ్యంలో అన్నమయ్య జిల్లాను యధాతథ స్థితిలోనే కొనసాగించాలని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అన్నమయ్య జిల్లాను విభజించేందుకు ప్రయత్నాలు జరుగుతు న్నాయన్న వార్తలు ప్రజల్లో ఆందోళన రేకెత్తిస్తు న్నాయన్నారు. అన్నమయ్య జిల్లా నుంచి మదనపల్లి ప్రాంతాన్ని వేరు చేసి మరో జిల్లా గా ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో రాయచోటి జిల్లా కేంద్రంగా కొనసాగడం ప్రశ్నా ర్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు నియోజ కవర్గం ప్రాతిపదికన జిల్లాల పునర్విభజన జరిగిందన్నారు. పార్లమెం టు పరిధిలోని అన్ని నియోజకవర్గాల ప్రజానీకానికి భౌగోళి కంగా అనుకూలమైన రాయచోటినీ జిల్లా కేంద్రంగా చేయడం అందరికీ సమయోచిత నిర్ణయమన్నారు. ఇటీవల చిత్తూరు జిల్లాలో ఉండే పుంగనూరు నియోజకవర్గాన్ని అన్నమయ్య జిల్లాలోకి తీసుకురావడం సంతోషదాయకమన్నారు. మదనపల్లిను నాలుగు నియోజకవర్గాలతో జిల్లా కేంద్రంగా చేస్తే, రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరులను కలిపి జిల్లా కేంద్రంగా చేస్తే పనిచేసే కలెక్టర్లు, ఉన్నతాధికారులకు ఆసక్తి ఉండకపోవడంతో పాటు జిల్లాలకు కూడా భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారి ప్రజలకు ఇబ్బందుల్లో తెచ్చిపెడుతుందన్నారు. మదనపల్లె ఒక అద్భుతమైన పట్టణమని, ఎంతో అభివృద్ధి చెందిన ప్రాంతమన్నారు.ఆ ప్రాంతం వల్లనే అన్నమయ్య జిల్లాకు ఒక దిశ,దశ ఏర్పడుతుందన్నారు. ఈ జిల్లాకు మదనపల్లె ప్రాంతం గుండె కాయలాంటిదన్నారు. అన్నమయ్య జిల్లాను బలహీన పరిచే నిర్ణయం తీసుకోవద్దని, యధాస్థితిగా కొనసాగించమని కోరుతున్నామని పేర్కొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో ఐదుగురికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-రాజంపేట

స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో కె.ప్రతాప్, డి.శ్రీహరి హెచ్‌ఆర్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఐదుగురు విద్యార్థులు ఉద్యోగాలు పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డి.స్వర్ణలత తెలిపారు. 60 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా రాత, మౌఖిక పరీక్ష ద్వారా ఐదుగురిని ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల నియామక అధికారి యు.నరసింహులు, డాక్టర్ డి.వాసవిదేవి, సుస్మిత, వై.ప్రదీప్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ స్వర్ణలత

ముంచిన మొంథా

- 11,403 ఎకరాల్లో పంట నష్టం
- కడపలో 10,813, అన్నమయ్యలో 590 ఎకరాలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

> రైతుల ఆశలను మొంథా తుపాన్ ముంచేసింది. కడప, అన్నమయ్య జిల్లాల పరిధిలో 11,403 ఎకరాల్లోని పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కోత దశలో ఉన్న వరి, కంది, మినుములు, పెసర, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, పత్తి, నువ్వుల పంటలు ఉన్నాయి. కడప, అన్నమయ్య జిల్లాల పరిధిలో 26 మండలాల్లో 33 శాతం మేర దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ యంత్రాంగాలు ఎన్యూమరేషన్ చేశాయి. కడప జిల్లాలో 10,813 ఎకరాలు, అన్నమయ్య జిల్లాల్లో 590 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించి ప్రభుత్వానికి నివేదికను అందజేయనున్నట్లు తెలుస్తోంది.

కడప, అన్నమయ్య జిల్లాల్లోని 11,403 ఎకరాలకు నష్టం వాటిల్లింది. ఈ నెల 25 నుంచి ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, తాజాగా ఏర్పడిన మొంథా తుఫాన్ ధాటికి కడప జిల్లాలో 10,813 ఎకరాలు, అన్నమయ్య జిల్లాలో 590 ఎకరాల్లోని పంటలు దెబ్బతిన్నాయి. ఈ లెక్కన 11,403 ఎకరాల్లో వరి, వేరుశనగ, మినుములు, మొక్కజొన్న, జొన్న, కంది, పెసర, పత్తి, నువ్వుల రైతులు తీవ్రంగా నష్టపోయారు. కడప, అన్నమయ్య జిల్లాల్లో జిల్లాలోని 3,235 ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. దీంతోపాటు 175 ఎకరాల్లో వేరుశనగ, 6,350 ఎకరాల్లో మినుములు, 293 ఎకరాల్లో పెసర, 385 ఎకరాల్లో మొక్కజొన్న, కంది 167 ఎకరాలు, పత్తి 701 ఎకరాల్లో నష్టం వాటిల్లింది. అన్నమయ్య జిల్లాకు చెందిన 432 మంది రైతులకు చెందిన 590 ఎకరాల విస్తీర్ణంలో పంటలు దెబ్బతిన్నాయి. 575 ఎకరాల్లో వరి, 10 ఎకరాల్లో వేరుశనగ, మూడు ఎకరాల్లో మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లి ంది. కడప జిల్లాలో సగటున 50.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలోని బద్వేల్ నియోజకవర్గ పరిధిలో అత్యధిక వర్షపాతం నమోదైంది. అత్యధికంగా బి.కోడూరులో 137 మి.మీ, కాశినాయనలో 128, పోరుమామిళ్లలో 127, కలసపాడులో 111.6, గోపవరంలో 111.2లో , బి.మఠంలో 89.6, బద్వేల్‌లో 81.6, అట్లూరులో 71.6, మైదుకూరులో 70.మి.మీ వర్షపాతం నమోదైంది. అన్నమయ్య జిల్లాలోని 30 మండలాల్లో ఒక మండలం మినహా మిగిలిన 29 మండలాల్లో 32.7 శాతం సగటు వర్షపాతం నమోదైంది.



నందలూరు : నేలకొరిగిన వరి పంట (ఫైల్ ఫొటో)

ఇరిగేషన్ అధికారా.. మజాకా..!



ఇరిగేషన్ కార్యాలయంలో ఖాళీగా దర్శనమిస్తున్న డిఇ కుర్చీ

- కాపురం తిరుపతిలో.. ఉద్యోగం వాల్మీకిపురంలో
- తుపాన్‌లోనూ కనిపించని వైనం
- మండిపడుతున్న ప్రజానీకం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ఇరిగేషన్ అధికారా మజరా.. తిరుపతిలో కాపురం ఉంటూ.. ఉద్యోగానికి రాకుండా కాలయాపన చేస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వాల్మీకిపురంలో పని చేస్తున్న ఇరిగేషన్ అధికారికే రెండు పోస్టులు ఉండడంతో తాను చేసేదే న్యాయం అనే పనిలో పడ్డారు. వాల్మీకిపురం ఎఇ, డిఇ రెండు పోస్టులు ఒకరికే ఉండడంతో కార్యాలయానికి రాకుండా తిరుపతిలో ఉంటూ ఫోన్ చేస్తే కలికిరిలో ఉన్నా.. గుర్రంకొండలో ఉన్నా అని చెబుతూ కాలయాపన చేస్తున్నట్లు ఆరోపణలు అనేకం ఉన్నారు. ఇరిగేషన్ కార్యాలయంలో ఒకరు మాత్రమే సిబ్బంది ఉంటారని, మిగిలిన ఎవ్వరూ కనిపించరని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో ఒక్క సిబ్బంది మాత్రమే ఉండడంతో భోజనానికి, ఇతర పనులకు వెళ్లినప్పుడు కార్యాలయానికి తాళాలు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. తుపాన్ సమయంలో కూడా పంచాయతీ కార్యదర్శుల వద్ద నుంచి చెరువుల ఫోటోలను తెప్పించుకొని, అధికారి తిరుపతిలోనే ఉన్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి అధికారులు కార్యాలయాలకు వచ్చేలా చర్యలు తీసుకొని, స్థానికంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మైనార్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

ప్రజాశక్తి-రాయచోటి

ఎస్ఐ, కానిస్టేబుల్, టెట్, డిఎస్‌సి, ఉద్యోగాలకు అర్హులైన మైనార్టీ అభ్యర్థులకు ఆన్‌లైన్ ద్వారా ఉచితంగా కోచింగ్ ఇస్తున్నట్లు జిల్లా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.కె హిదాయతుల్లా తెలిపారు. ఆసక్తి అర్హులైన అభ్యర్థులు http://apcedm mwd.org వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొవాలని తెలిపారు. తమ బయోడేటను సిఇడిఎం కార్యాలయం, భవానిపురం, విజయవాడ-520012 చిరునామాకు పంపించవలెనున్నారు. ఇతర వివరంల కొరకు ఫోన్ నెంబర్ 9849901140ను సంప్రదించాలని సూచించారు.

నేడు వాల్మీకిపురం మండల సమావేశం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ భవనంలో గురువారం మధ్యాహ్నం 3గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ మనోహర రాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని, జడ్‌పిటిసి, కో-ఆప్షన్ మెంబరు, సర్పంచులు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశంలో ఉపాధి హామీ, వాటర్ షెడ్, తాగునీరు, గృహ నిర్మాణం, రెవెన్యూ, పౌర సరఫరాలు, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పశుసంవర్ధకశాఖ, విద్యుత్, వెలుగు, జలవనరుల శాఖపై చర్చించడం జరుగుతుందని తెలిపారు.

కడప ఎఎస్‌పికి ఘన సన్మానం

ప్రజాశక్తి-రాయచోటి

గతంలో రాయచోటి అర్బన్ సిఐగా పనిచేసి వివిధ హోదాలలో ఇతర ప్రాంతాలలో పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై కడప జిల్లా అదనపు ఎస్‌పిగా విధులు నిర్వర్తిస్తున్న ప్రకాష్‌బాబును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని పిసిఆర్ గ్రాండ్ కల్యాణ మండపంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఎఎస్‌పి ప్రకాష్ బాబు ఎక్కడ పని చేసినా లా అండ్ ఆర్డర్ విషయంలో కానీ, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారంలో, ట్రాఫిక్ సమస్య నియంత్రణలోముక్కుసూటిగా వ్యవహ రించే తత్వం గల వ్యక్తని కొనియాడారు. ప్రజలతో అవినాభావ సంబంధాలు కొనసాగిస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ పోలీసు వృత్తికే వన్నె తెచ్చిన వ్యక్తని పేర్కొన్నారు. రాయచోటిలో అర్బన్ సిఐగా పని చేసిన కాలంలో పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారన్నారు. కార్యక్రమంలో బంగారు దుకాణాల అసోసియేషన్ కార్యదర్శి ఇర్షాద్ అలీఖాన్, లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వ్యవస్థాపకులు పిఎస్ హరినాథ్ రెడ్డి, లయన్ నాగేశ్వరరావు, బంగారు దుకాణాల యజమానులు సయ్యద్, జానకిరామ్, విజయ్ రెడ్డిమేడ్ షాఫ్ యజమాని కూనా విజయ్, దిగువ అబ్బవరం మాజీ వైస్ సర్పంచ్ తిరుపాల్ నాయుడు, మాజీ కౌన్సిలర్ చెంగా ఈశ్వరయ్య, ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు సయ్యద్ రియాజుద్దీన్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



ఎఎస్‌పిని సన్మానిస్తున్న పట్టణ ప్రముఖులు



కార్యక్రమంలో జ్యోతిప్రజ్వలన చేస్తున్న హరినాథరెడ్డి

'మిట్స్'లో కృత్రిమ మేధస్సుపై అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లె

మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) విభాగం ఆధ్వర్యంలో కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విసి డాక్టర్ యువరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాల్టెక్ ఇండియా సిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు సీనియర్ ఎస్ఎఫ్‌సిసి డెవలపర్ దిగవీటి హరినాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటాను సమర్థవంతంగా వినియోగించి, ఎఐ, క్లౌడ్ టెక్నాలజీల సహాయంతో స్మార్ట్ సొల్యూషన్‌లుగా మార్చడం ద్వారా సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. డేటా ట్రాన్స్‌ఫర్మేషన్ ద్వారా కొత్త అవకాశాలు సృష్టించబబ డుతున్నాయని తెలిపారు. భవిష్యత్తు ఉద్యోగాలు, నైపుణ్యాల రూపురేఖలు ఈ సాంకేతికతలపై ఆధారపడతాయని పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికతలు ప్రపంచాన్ని వేగంగా మార్చుతున్నాయని, పరిశ్రమలు, విద్య, ఆరోగ్య, రవాణా, ఆర్థిక రంగాలలో ఎఐ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ప్రస్తుత ఆకర్షణీయమైన కెరీర్ అవకాశాలలో క్లౌడ్ కంప్యూటింగ్ ఒకటిగా నిలుస్తోందని, వ్యాపారాలు, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడంలో క్లౌడ్ కంప్యూటింగ్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఈ సాంకేతికతను నేర్చుకోవడం ద్వారా అపారమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, అమెజాన్ వెబ్ సర్వీసెస్ కూడా ఈ రంగంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించిందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ ఆర్.కల్పన, కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.చొక్కనాథన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తి నాదిర్షావలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన వ్యక్తి నాదిర్షావలి అని తోటి ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ క్వామీ ఉర్దూ శిక్షక్ కర్మచారి సంఘ్ నేతృత్వంలో విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఈ పురస్కారానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వంద మంది ఉపాధ్యాయులను ఎంపిక చేయగా అందులో మదనపల్లె నియోజకవర్గం, నిమ్మనపల్లె మండలం ఉర్దూ పాఠశాల నుండి అబ్దుల్ నాదిర్షావలి ది నేషనల్ ఉర్దూ టీచర్ అవార్డు అవార్డుతో పాటు బంగారు పతకం, ప్రశంసాపత్రం అందుకోవడం గర్వకారణమన్నారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ.అపర్ణాదేవి, ఉపాధ్యాయులు ముంతాజ్ బేగం, గుల్జార్ అహ్మద్, ఇర్షాద్‌అలీ, ఇర్ఫాన్ మసూద్, నయాజ్ ఖాన్, నౌషాద్ అలీ, ఖాదర్ వలి, నీలవేణి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నాదిర్షావలి చక్కని విద్యా బోధనతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం అబ్దుల్ నాదిర్షా వలి మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. తాను ఈ అవార్డు అందుకోవడం వెనుక పాఠశాలలోని తోటి ఉపాధ్యాయులు, స్నేహితులు, శ్రేయోభిలాషుల సహకారం ఎంతో ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత నాణ్యమైన, సులభతరమైన విద్యా బోధనతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.



చెరువును పరిశీలిస్తున్న డిఇ గోపికృష్ణ, ఎఇ శ్రీనివాసులు

చెరువుల పరిశీలన

ప్రజాశక్తి-కలికిరి

మండలంలోని చెరువులను ఇరిగేషన్ డిఇ ఐ.గోపికృష్ణ పరిశీలించారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా చెరువులను పరిశీ లిస్తున్నట్లు ఆయన తెలిపారు. గత నెల రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుండ్లూరు పంచా యతీలోని భయపరెడ్డి చెరువుకట్ట మరమ్మతలకు గురి కావడంతో ఇరిగేషన్ ఎఇ శ్రీని వాసులు ఆధ్వర్యంలో వాటిని మరమ్మతులు చేయించారు. దీనిపై డిఇ చెరువు దగ్గరికి వచ్చి నాణ్యతను పరిశీలించారు. అనంతరం అయ్యప్ప నాయినిచెరువు, నాగిరెడ్డి చెరువు, అద్దవారిపల్లి చెరువు, మేడికుర్తి ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్‌లో వచ్చే వర్షాలను దృష్టిలో పెట్టుకొని చెరువులు నాణ్యతను పరిశీలిం చడం జరిగిందని, మేడికుర్తి ప్రాజెక్టు కూడా మరమ్మతుల కోసం కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించామని, కలెక్టర్ ఉత్తరువులు వచ్చింది తరువాత మరమ్మతు పనులు ప్రారంబి. స్తామని తెలిపారు.

విశ్రాంత ఉపాధ్యాయుడి మృతికి నివాళి

ప్రజాశక్తి-రామాపురం

విశ్రాంత ఉపాధ్యాయుడు లక్కిరెడ్డిపల్లి ఎంపిపి మేనమామ బాదేపల్లి వెంకటరామిరెడ్డి(85) మృతికి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి సంతాపం తెలిపారు. మండలంలోని హసనాపురం పంచాయతీ ఎర్రింంవాళ్ళపల్లెకు చెందిన వెంకట్రామిరెడ్డి లక్కిరెడ్డిపల్లి ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డికి మేనమామ. ఆయన కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మోహన్‌రెడ్డి వెంకటరామిరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. ఆయన వెంట లక్కిరెడ్డిపల్లి ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఉపాధిహామీ ఎపిఒ నరేందర్ రెడ్డి, దిన్నెపాడు యువ నాయకుడు గజేందర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



అశోక్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం వెంకటరమణ

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు నాగిరెడ్డిపల్లె విద్యార్థి

ప్రజాశక్తి - నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లి జడ్‌పి హైస్కూల్ విద్యార్థి కోమటిగుంట అశోక్ ఇటీవల జరిగిన అండర్-14 బాలుర వాలీబాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. కడప మాంటిస్సోరి జగతి ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన పోటీల్లో పదో తరగతికి చెందిన అశోక్ వాలీబాల్ పోటీల్లో తన ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయురాలు గౌరీ తదితరులు బుధవారం అశోక్‌ను అభినందిస్తూ జ్ఞాపిక, పుస్తకం బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు రాజేంద్ర పాల్గొన్నారు.



బాధితుడికు ఆర్థిక సాయం అందిస్తున్న గ్రామస్తులు

కేన్సర్ బాధితుడికి రూ.2 లక్షలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-సుండుపల్లి

మండల పరిధిలో బాగంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దీన్నేమీద బలిజపల్లెకు చెందిన బోనంశెట్టి నాగరాజ కుమారుడు నాగచైతన్య(14) బోన్ బ్లడ్ కేన్సర్‌తో వ్యాధితో వేలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పెద్ద బలిజపల్లె, గుట్టకడబలిజపల్లి, మల్లక్కగారిపల్లి గ్రామస్తుల వారితో దాతృత్వంతో రూ.2లక్షలు నగదును వారి కుటుంబ సభ్యులకు అందించారు. గ్రామానికి చెందిన అన్న య్యగారి రవీంద్ర, ఋషి, పెద్దబలిజపల్లి గ్రామస్థులు, శ్రీరాములువారి గుడి కుటాలమ్మ, కోతపురమ్మ వార్ల గుళ్ళతో పాటుగా గుట్టకడబలిజపల్లి, మలక్కగారిపల్లి తదితర గ్రామ ప్రజలుముందుకొచ్చారు. ఇప్పటికే రూ.20 లక్షల పైగా ఖర్చు అవడంతో పాటు మరో రూ.40 లక్షలు పైగా అవుతుందని వైద్య నిపుణులు తెలిపారన్నారు. ఎవరైనా దాతలు ముందుకు ఆర్థిక సహాయం అందజేసి ప్రాణాలను కాపాడాలని కుటుంబ సభ్యులు వేడు కుంటున్నారు. ప్రభుత్వం తరపు నుంచి అయిన ఆదుకోవాలని అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రామా శ్రీనివాస్ నాగరాజ, వెంకటేష్, రామాంజులు, మధన,సుబ్బరాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

తిరుపతి కలెక్టర్‌ను కలిసిన 'యల్లటూరు'

ప్రజాశక్తి-రాజంపేట

తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను బుధవారం జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి యల్లటూరు శ్రీనివాసరాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు విశ్రాంత పోలీస్ అధికారి కడిమెల్ల శ్రీనివాసరాజు, గంగారపు శివ, వేగి శరత్ బాబు నాయుడు పాల్గొన్నారు.

మోస్తరు వర్షపాతం నమోదు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి తంబళ్లపల్లె నియోజకవర్గంలో మొంథా తుఫాను ప్రభావంతో మంగళవారం మోస్తరు వర్షాలు కురిశాయి. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు పెద్దమండ్యంలో అత్యధికంగా 13.4 మి.మీ వర్షపాతం నమోదైందని మదనపల్లె డిప్యూటీ డిఎస్‌ఒ శేషయ్య తెలిపారు. తంబళ్లపల్లెలో 4 మి.మీ, బి. కొత్తకోటలో 3.4మి మీ, పిటిఎంలో 2.4మి.మీ, ములకలచెరువులో 2.4 మి.మీ, కురబల కోటలో 0.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు.

రైతులకు పంట నష్టపరిహారం పంపిణీ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

మండలంలోని కుక్కలదొడ్డి, బాలిరెడ్డిపల్లి గ్రామంలో ఏనుగులు, అడవి పందుల దాడుల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కుడా చైర్మన్ ముక్కా రూపనందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పంట నష్ట పరిహారం చెక్కులను బాలుపల్లె ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మీపతి ఆధ్వర్యంలో అందించారు. నష్టపోయిన రైతు కె. శ్యామల రూ38,400లు, బండి వాడల పూర్ణమ్మ రూ.60వేలు, కె.వెంకటరమణ రూ.38,400లు పరిహార చెక్కులను ఫారెస్ట్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముక్కా వరలక్ష్మి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎదుర్కొన్న ప్రతి ఇబ్బందిని ప్రభుత్వం గమనిస్తోందని, అడవి జంతువుల దాడులతో నష్టపోయిన వారందరికీ త్వరితగతిన పరిహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇక ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసి కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని తెలిపారు. ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ రైతుల కష్టాలను అర్థం చేసుకుని ప్రభుత్వం ఎల్లప్పుడూ వారి పక్కన ఉంటుందని పేర్కొన్నారు.



రైతులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్, వరలక్ష్మి, అటవీశాఖ సిబ్బంది

ప్రకృతి వైపరీత్యాలు లేదా జంతువుల దాడులతో ఎవరూ నష్టపోకూడదనే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఫారెస్టర్ బాలచంద్రుడు, డిఆర్ఒ ఎస్.చంద్రకళ, ఎఫ్‌బిఒఆర్ సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

'పది' పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎసిఎంఒ



తరగతి గదిని పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రాజు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

2025-26 విద్యా సంవత్సరానికి మార్చిలో జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలను బుధవారం ఎసిఎంఒ కొండూరు శ్రీనివాస్‌రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యా కమిషనర్ విజయరామరాజు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. 2026 మార్చిలో జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలు, జిల్లాలో మొత్తం 121 సెంటర్లు ఏర్పాటు చేశామని అందులో కొన్ని సెంటర్లలో విద్యార్థులకు వసతులు డెస్కులు, విద్యుత్ సౌక ర్యం, ఫ్యాన్లు, తాగునీరు వీటిపైన ఆరా తిస్తున్నామని తెలిపారు. పరీక్ష కేంద్రా నికి వచ్చే విద్యార్థికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. లక్కిరెడ్డిపల్లిలోని గతంలో మూడు సెంటర్లు ఉండే వని ప్రస్తుతం సౌకర్యాలను బట్టి రెండు సెంటర్లుగా వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, సూపరింటెండెంట్ రవికుమార్ తెలిపారు.

ఎక్స్‌ప్రెస్ బస్సు కన్నా.. పల్లెవెలుగు మిన్నా..!

ఘాట్ రోడ్డులో మొరాయించిన మదనపల్లె-1 డిపో బస్సు

ప్రజాశక్తి-పీలేరు

ఈ ఎక్స్‌ప్రెస్ బస్సు కన్నా పల్లెవెలుగు బస్సే మిన్న అంటూ ప్రయాణికులు పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం 12.50 గంటలకు తిరుపతి ఆర్‌టిసి బస్టాండు నుంచి మదనపల్లి - 1 డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు బయలుదేరింది. బస్సులో వేగం తగ్గిపోవడంతో భాకరాపేట ఘాట్ రోడ్డులోని ప్రతి మెట్టలోనూ ఆది ఎక్కలేక మొరాయించసాగింది. తిరుపతి నుంచి ఈ బస్సు తర్వాత బయలుదేరిన 7 బస్సు సర్వీసులు ఘాట్ రోడ్డులో ఈ ఎక్స్‌ప్రెస్ బస్సును తొలగించుకుని ముందుకు వెళ్లాయి. మిట్ట వచ్చిన ప్రతిసారీ బస్సు వెనక్కు వెళ్లకుండా కండక్టర్‌తో పాటు మరో ప్రయాణికుడు కిందికి దిగుతూ దాని వెనక చక్రం క్రింద బండరాతిని అడ్డంగా పెట్టుకు రావడంతో అతి కష్టం మీద బస్సు ఘాట్ ఎక్కి ముందుకు నడుస్తుండడంతో అందులోని ప్రయాణికులు తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. ఘాట్ రోడ్డులో ఇలాంటి బస్సులు నడుపుతూ ప్రయాణీకుల ప్రాణాలతో చెలగాటమాడడం తగదన్నారు. దురదృష్టవశాత్తు బస్సు వెనక్కు దొర్లి ఏ లోయలో దూసుకు పోతే ప్రయాణీకుల ప్రాణాలకు భరోసా ఎక్కడుంటుందని వారు ప్రశ్నించారు. తిరుపతిలో మధ్యాహ్నం 12:50లకు బయలుదేరిన బస్సు భాకరాపేటకు



ఘాట్ రోడ్డులోటైరు కింద రాయిపెడుతున్న ప్రయాణికులు, కండక్టర్

2:57 గంటలకు చేరుకుంది. సాయంత్రం 4:15 గంటలకు మదనపల్లి చేరాల్సిన ఈ బస్సు సర్వీసు సాయంత్రం 4 గంటలకు పీలేరు ఆర్‌టిసి బస్టాండు వరకు మాత్రమే చేరింది. ఇలా వేగం లేని బస్సులతో ప్రయాణికుల విలువైన సమయాన్ని వృధా చేయడం సబబు కాదని ప్రయాణికులు చెప్పుకొచ్చారు. ఈ విషయంలో ఆర్‌టిసి అధికారులు స్పందించి ఘాట్ రోడ్డు సర్వీసులకు మంచి బస్సులను పంపాలని ప్రయాణికులు కోరుతున్నారు.



బురదమయమైన పేటగడ్డవీధి

పేటగడ్డవీధి బురదమయం

ఇబ్బంది పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నందలూరు గ్రామపంచాయతీలోని దిగువవీధి మురికి నీటితో బురదమయం కావడంతో ఆ వీధి ప్రజలు, వృద్ధులు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసనతో, దోమలతో ఇబ్బం దులు పడుతున్నామన్నారు. మలేరియా, డెంగీ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశముందన్నారు. పంచాయతీ అధికారులు సమస్యలను పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. వీధిలో డ్రెయినేజీ ఏర్పాటు చేసి సమస్య తీర్చాల న్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గంటా వాసుదేవయ్య మాట్లాడుతూ రూ.25లక్షలతో సిసి రోడ్డుకు ఎస్టిమేషన్ వేసి పంచాయితీ అప్రూవల్ చేసి కలెక్టర్‌కు పంపించినా పట్టించుకోవడంలేదన్నారు.

కోరం లేక మండల సమావేశం వాయిదా

ప్రజాశక్తి-బి.కొత్తకోట

సంఖ్యా బలం లేని కారణంగా బుధవారం జరగాల్సిన బి.కొత్తకోట మండల సర్వ సభ్య సమావేశం వాయిదా పడింది. ఎంపిడిఒ షకూర్, ఎంపిపి లక్ష్మీనరసమ్మ మండలంలోని వివిధ శాఖ అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఎంపిటిసి, సర్పంచులు సమావేశానికి హాజరు కాలేదు. ఎంపిడిఒ మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాప్రతినిధుల కోసం చూసి అనంతరం సమావేశాన్ని వాయిదా వేశారు. తదుపరి సమావేశం తేదీని గురువారం తెలుపు తామన్నారు. సమావేశం సందర్భంగా ఎలాంటి గొడవలు జరగకుండా సి.ఐ బి.గోపాల్‌రెడ్డి బందోబస్తు నిర్వహించారు. మండలంలోని 11 మంది ఎంపిటిసిలు అందరూ కూడా వైసిపికి పార్టీకి చెందినవారే. ఎంపిటిసిలు అందరూ ప్రస్తుత ఎంపిపి లక్ష్మీ నరసమ్మను గత మండల సమావేశం జరిగినప్పుడు తన పదవికి తక్షణం రాజీనామా చేయమంటే రాజీనామా చేయలేదు. దీంతో సమావేశాన్ని ఎంపిటిసిలు, సర్పంచులు సమావేశాన్ని బహిష్కరించి హాజరు కాలేదు. ఎంపిపిపై వచ్చిన అవిశ్వాసం తీర్మానంపై చర్చించడానికి మదనపల్లి సబ్ కలెక్టర్ నవంబర్ 12న బి.కొత్తకోట మండల ఎంపిడిఒ కార్యాలయంలో జరిగే సమావేశానికి కావాలని సభ్యులకు



సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న ఎంపిడిఒ షకూర్

నోటీసులు జారీ చేశారు. వచ్చే నెల 12న బి.కొత్తకోట ఎంపిపిపై పెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ ఉంటుందని తెలిసింది. మండల సమా వేశానికి సంబంధంలేని వారు హాజరవుతున్నారని, కేవలం ప్రజా ప్రతినిధులు మాత్రమే హాజరయ్యే విధంగా అధికారులు చొరవ చూపాలని ఎంపిటిసిలు సూచించారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : వైసిపి

ప్రజాశక్తి-కాశినాయన

తుపాన్ వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం ఆర్థిక సహాయం ఆదుకోవాలని వైసిపి నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చిన్నాయపల్లె, కోడిగుడ్లపాడు గ్రామాల్లో నష్టపోయిన ఉల్లి రైతులను కలిసి వారి బాధలను స్వయంగా పరిశీలించి పరిస్థితులను తెలుసుకున్నారు. వర్షంతో నీటమునిగిన ఉల్లి పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షంతో వేల ఎకరాల్లో పంటలకు నష్టం జరిగిందన్నారు. రైతులు రూ.లక్షల్లో అప్పులు చేసి పంటలు వేసుకున్నారని తెలిపారు. వర్షంతో పూర్తిగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జగన్ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నేరుగా ఇన్సూరెన్స్ చెల్లించేవారన్నారు. కూటమి ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. కార్యక్రమంలో గంగనపల్లె సర్పంచ్ బసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు

కాలనీల్లో సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - బద్వేలు

పట్టణంలోని రూపారాంపేట, మొండివాడ కాలనీల్లో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య అన్నారు. బుధవారం వారు ఆయా కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూపరంపేట, మొండివాడలో నివాసం ఉన్న దాదాపు 40 కుటుంబాలు 60 ఏళ్ల నుండి అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని తెలిపారు. ఇంటి, నీటి పన్ను, కరెంటు బిల్లులు చెల్లిస్తున్నా వారి సమస్యలు పరిష్కరించే నాథుడు లేడని ఆవేదన వ్యక్తం చేశారు. 20 కుటుంబాల ఇళ్లలు చిన్నపాటి వర్షానికి కారుతున్నాయని, వానాకాలం వస్తే వారు అనేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. కలెక్టర్ స్పందించి ఇండ్లకు ఇంటి పట్టాలతో పాటు పక్కా గృహాలు మంజూరు చేయించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కె.బాబు, కె.శివ, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్, పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

నకిలీ మద్యం గుర్తించేందుకే ఎపి ఎక్సైజ్ సురక్ష యాప్

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ సుబ్బారెడ్డి బుధవారం తన సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు మద్యం దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా లైసెన్స్, మద్యం నిల్వలు, అమ్మకాలు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మద్యం ప్రామాణికతను నిర్ధారించేందుకు ప్రభుత్వం 'ఎపి ఎక్సైజ్ సురక్ష' పేరుతో ప్రత్యేక యాప్‌ను ప్రారంభించిందన్నారు. ఈ యాప్ ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న బార్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా అది అసలైనదా లేక నకిలీనా అని సులభంగా తెలుసుకోవచ్చని అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో 'సురక్ష' పేరుతో పలు యాప్‌లు అందుబాటులో ఉన్నప్పటికీ, మద్యం ప్రామాణికతను చెక్ చేయడానికి ఉపయోగపడేది ప్రభుత్వ ఆధ్వర్యంలో రూపొందించిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ మాత్రమే అని. ప్రజలు మద్యం కొనుగోలు చేసే సమయంలో ఈ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని తెలియజేశారు. ఇలా చేస్తే నకిలీ మద్యం విక్రయాలను అరికట్టడంలో సహకారం అందించినట్లవుతుందని కూడా ఆయన చెప్పారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ గుణశేఖర్,గురువయ్య, రత్నం, రెడ్డిశేఖర్, ఉమామహేష్ పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మండలంలోని సచివాలయాల్లో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బాల ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ త్యాగరాజు పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఆధార్‌లో తప్పులుండటం, అప్‌డేట్ లేకపోవడంతో నామినల్ రోల్స్‌లో ఇబ్బందులు ఉన్నందున ప్రత్యేక బాల ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాలలో ఆధార్ కార్డు అప్‌డేట్ తప్పులుంటే సరిచేసుకోవడం వంటివి చేసుకోవ చ్చునన్నారు. ఈ నెల 31 వరకు బాల ఆధార్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని విద్యార్థులు, తల్లితండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఐసిటిసి కౌన్సిలర్ చంద్రమోహన్ అన్నారు. బుధవారం పట్టణంలోని రాగిమాను కూడలి వద్ద కృషి సంస్థ వారితో కలసి ఎయిడ్స్, హెచ్‌ఐవి, సుఖ వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి, తీసుకోవలసిన జాగ్రత్తలపై కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధికి మందులేదని నివారణ ఒక్కటే మార్గమన్నారు. జీవిత భాగస్వామితోనే లైంగిక సంబంధం కలిగిఉండాలన్నారు. ఎయిడ్స్ రోగులపై వివక్ష చూపకుండా ఆదరించాలన్నారు. 30 మందికి రక్త పరీక్షలు చేశారు. అన్ని ప్రభుత్వాసుపత్రిల్లో ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేస్తారని కో-ఆర్డినేటర్లు సావిత్రి, పల్లవి చెప్పారు. అనుమానం ఉన్న వారు భయం వీడి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

క్రైం కార్నర్



నిందితుల అరెస్టు చూపుతున్న పోలీసులు

గంజాయి నిర్మూలనకు..

కొనసాగుతున్న పోలీసు దాడులు

- ఇద్దరు విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

గంజాయి నిర్మూలనకు మదనపల్లె పోలీసుల దాడులు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. సోమవారం మదనపల్లె రెండవ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు, మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో ఇద్దరిని అరెస్టు చేశారు. తాజాగా బుధవారం మదనపల్లె ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో గంజాయి విక్రయం కేసులో మరో ఇద్దరి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అరెస్టుకు సంబంధించి వన్ టౌన్ సిఐ మహమ్మద్‌రఫీ, ఎస్ఐ అన్సర్ భాష లు వివరాలను వెల్లడించారు. వారు మాట్లాడుతూ మదనపల్లె పట్టణం, బసినికొండ అగ్గిపెట్టె కాలనీకి చెందిన విజయకుమార్, కురబలకోట మండలం కసాయి వీధి చెందిన మహమ్మద్‌అనీఫ్ స్థానిక నక్కలదిన్నె తండా వద్ద ద్విచక్ర వాహనంలో వెళుతూ పోలీసులకు పట్టుబడ్డారు. వారి వద్ద తనిఖీ చేయగా 1,800 గ్రాముల గంజాయి పట్టుబడింది. గంజాయిని బయటి వ్యక్తుల వద్ద కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. నిందితులపై ఎన్‌డిపిఎస్ యాక్టు కింద కేసు నమోదు చేసి, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

మద్యం సేవించి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రామాపురం

మద్యం సేవించి లక్ష్మీనారాయణ(62) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రాచపల్లి పంచాయతీ ఎగువ ఉప్ప రపల్లికి చెందిన టేకూరి లక్ష్మీనారాయణ తాగుడుకు బానిసై మంగళవారం రాత్రి అతిగా మద్యం సేవించాడని తెలిపారు. ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నించి మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్కూల్ సమీపంలో కింద పడడంతో తలకు బలమైన దెబ్బ తగిలి మృతి చెందా డని చెప్పారు. బుధవారం తెల్లవారుజామున మండల కేంద్రానికి వచ్చే కొందరు గమ నించి చూడగా అప్పటికే మృతి చెంది ఉండడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లి ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

చీటీ డబ్బులు ఇవ్వలేదని యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన బుధవారం పట్టణంలో జరిగింది. బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు.. మదనపల్లె మండలం, బసినికొండ వడ్డి పల్లికి చెందిన గోపాల్ కుమారుడు విజయ్ స్థానికంగా ఉన్న గులాబీ అనే మహిళ వద్ద రూ.50వేల చీటీ వేశాడు. చివరి కంతుల వరకూ చీటీ డబ్బులు కట్టాడు. అయితే నిర్వాహకురాలు కట్టిన చీటీ ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. కుటుంబ పోషణ నిమిత్తం బయట వ్యక్తుల నుంచి అప్పులు తీసుకోవడం, వారి నుంచి వేధింపులు ఎక్కువ కావడంతో ఏమి చేయాలో పాలుపోక పురుగులమందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితుడిని స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో డ్రైవర్ ..

మదనపల్లె అర్బన్ : కుటుంబ సమస్యలతో ఆటో డ్రైవర్ ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన బుధవారం మదనపల్లె పట్టణంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు.. స్థానిక కాలనీ గేటులో నివాసముంటున్న యూనస్(27) స్థానిక ఇండియన్ యూనియన్ క్లబ్ వద్ద ఆటో సీరియల్‌లో ఉంటూ, ఆటో నడుపుకొని జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో కుటుంబ సమస్యలతో తీవ్ర మనస్థాపానికి గురైన యూనస్ ఇంట్లోనే ఉరి వేసుకోని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఉరి నుంచి తప్పించి స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతిని మోసగించిన వ్యక్తికి జీవిత ఖైదు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్ : యువతిని వివాహం చేసుకుంటానని చెప్పి మోసం చేసిన కేసులో రైల్వేకోడూరు మండలం రెడ్డివారిపల్లికి చెందిన గొంతు సుబ్రహ్మణ్యం అనే వేక్తికి కడప 7వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.ఎస్.రమేష్‌కుమార్ జీవిత ఖైదు, రూ.1.60లక్షల జరిమానా విధించారు. 2022 మార్చి 22న బాధితురాలు చేసిన ఫిర్యాదు ఆధారంగా రైల్వేకోడూరు పోలీసులు కేసు నమోదు చేసి వేగంగా దర్యా ప్తు పూర్తి చేశారు.ఆధారాలతో కోర్టులో ప్రవేశపెట్టడంలో ఎఎస్‌పి మనోజ్ హెగ్డే, న్యాయం సాధనలో కృషి చేసిన అధికారులను ఎస్‌పి ధీరజ్‌కునుబిల్లి అభినందించారు.



శిక్ష పడిన ముద్దాయితో పోలీసులు